## సంభంధమైన కట్టడపురాయి నెం: 141

# వాక్యము తప్పక ఎదగాలి

## (The word must Grow)

కొన్ని విత్తనములు త్రోవప్రక్కన పడెను, పక్షులు వచ్చి వాటిని మ్రింగివేసెను. కొన్ని చాలామన్ను లేని రాతినేలను పడెను; అక్కడ మన్నులోతుగా ఉండనందున అవి వెంటనే. మొలిచెను గాని, సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడి వేరు లేనందున ఎండిపోయెను. కొన్ని ముండ్లపొదలలో పడెను, ముండ్లపొదలు ఎదిగి వాటిని అణిచివేసెను. కొన్ని మంచినేలను పడి, ఒకటి నూరంతలుగాను, ఒకటి అరువదంతులుగాను, ఒకటి ముప్పదంతలుగాను ఫలించెను. (మత్తయి 13:1-9, 18-23).

వాక్యము ఒక విత్తనము. మరియు నీవు దానిని నేలలో యుంచి, తరువాత రోజు బయటకు వెళ్ళి, దానిని త్రవ్విపైకి తీసి, "నా గోధుమ ఇంకా పెరగలేదు." అని చెపితే, దానిని మరలా నేలలోయుంచి, దానిని మట్టితోకప్పి, మరుసటిరోజు ఉదయమున వెళ్ళి. "అది మరలా ఎదుగుతుందా ఏమైనా", అని చూసినట్లైతే అది ఎన్నడూ ఆవిధముగా ఎదగదు. లేదు, లేదు. నీవు దానిని త్రవ్వి పైకి తీసిన ప్రతిసారీ దానిని నీవు ఆలశ్యము చేస్తున్నావు, అది నిజమేనా?

నీవు ఏమి చేయాలి? విత్తనము ఎదుగుట కొరకు నేల తయారు చేయబడిన దని నీకు తెలుసు. నీవు విత్తనాన్ని నాటి, దానిని నేలకు అప్పగించుము మరియు దానిని గూర్చి మర్చిపొమ్ము. మిగిలిన దానినంతా దేవుడు చేస్తాడు. మంచిది, ఆ విధానములోనే నీవు దేవుని యొక్క వాక్యముతో చేస్తావు. నీవు దానిని సరిగ్గా నాటి యున్నావు. దానిని మరలాత్రవ్వి పైకి తీయవద్దు. నీవు దానిని సరిగ్గానమ్ముచూ యుండుము (రోమా 10:8-10). దేవునికి దానిని అప్పగించుము. ఆయన దానిని ఎదుగునట్లు చేస్తాడు. అది నిజము.

దేవుడు చేసిన ఏ వాగ్దానమునైనా, సరిగ్గా నీవు దానిని నీ హృదయములో నాటి ఈలాగు చెప్పుము, అదినాదై యున్నది, ఆయన దానిని నాకు ఇచ్చాడు." చూడండి? చూడు, వెంటనే నీవు ఏ ఫలితములను చూడకపోవచ్చు. నీవు నీ మొక్కజొన్న

పంటను నాటిన వెంటనే, నీవు ఏ ఫలితములను చూడకపోవచ్చు. నీవు నీవ మొక్కజొన్న పంటను నాటినవెంటనే, నీవు ఎన్నడు ఒక మొక్కజొన్నను చూడవు, కాని మూలములుగా అది అక్కడయున్నది. నీవు దానిని ఒంటరిగా విడిచిపెట్టి దానికి నీరు కట్టుచున్నంత కాలము, అది ఎదుగుతుంది. దానిని గూర్చి కలతపడవద్దు. అది జీవపు భీజమును కలిగిన విత్తనము.....(2) ప్రతి దేవుని మాట దేవునిచే స్వయముగా జీవపు భీజమును కలిగియున్నది. దేవుడు వాక్యములోయున్నాడు. కాబట్టి అది ఎదుగుతుంది. అది ఎదుగుతుందని నీకు తెలుసు.

మనము దేవుని వాక్యమును తీసుకొని, దానిని అంగీకరించి, దానిని నమ్మి, దానిని అప్పగించినప్పుడు, అది ఎదుగుతుంది. అది నిజము ఇప్పుడు దానిని పైకి త్రవ్వుతూ యుండవద్దు. నీవు దానిని పాడుచేస్తావు. నీవు అపని చేసిన ప్రతిసారి, నీవు నీ పంటను పాడుచేస్తావు. కాబట్టి సరిగ్గా దానిని దేవునికి అప్పగించి, దానిని నమ్ముము (1 కొరింథీ 3:5-8) (1)

వాక్యమే విత్తనము. ప్రతి ఉదయమున అది ఎదిగినదో లేక లేదో అని, చూచుటకు నీవు దానిని త్రవ్వకుండా యున్నట్లైతే, సరియైన నేలలో యున్న విత్తనము ఎదుగుతుంది. నీవు దానిని సరిగ్గానాటి, దేవునికి అప్పగించి, మరియు అక్కడ దానిని విడిచిపెట్టుము. అది సరిగ్గా నేలలో యున్న విధానములో దానిని విడిచి పెట్టినట్లైతే, అదియే అది ఎదుగుటకు మార్గమై యున్నది.

మరియు అది అక్కడే తప్పక యుండవలసి యున్నది. అదే నీ హృదయ నేల, విశ్వాసము దానిని 'గంటగంటకు నీరుకట్టురూ, దేవుడు అలాగున చెప్పినట్లైతే, అది నీరై యున్నది! "దానిని చేయుట ఆ విధానములోనే, (2)

దేవుని యొక్క ఒక వాగ్దానమును మనము తీసుకొని, మన హృదయములో వేసుకొని, దానికి విశ్వాసముతో నీరు కడుతూ యుండాలి, అది బయటకు నెట్టుకొని, నెట్టుకొంటూ వస్తుంది. హల్లెలూయ! క్రీస్తు మన హృదయములో నాటబడిననీడు, పరిశుద్ధాత్ముడు, మనము చేచే ఒక కార్యమేమనగా, వాక్యములో నుండి త్రాగుతూ యుంటాము. మరియు అది రక్షణను బయటకు నెట్టుకొని వస్తుంది, అది దైవిక స్వస్థతను బయటకు నెట్టుకొని వస్తుంది, అది మహిమను బయటకు నెట్టుకొని

వస్తుంది, మనకు అవసరమైన సమస్తమును అది బయటకు నెట్టుకొని వస్తుంది, మనము క్రీస్తు యేసులో నాటబడిననీడు, అవన్నియూ తిన్నగా మనలో యున్నవి (కొలస్సీ) 2:9-10) (3)

పై నుండి మీరు శక్తిని పొందువరకు యెరుషలేములోనే నిలిచి యుండుడి, ఆ వాక్యము వారి చెవులు ముందే క్రుమ్మరించబడెను. వారు యెడతెగక దేవాలయములో ఉండి దేవునికి స్తోత్రము చేయుచుండిరి (లూకా 24:50-53, అ॥కా॥ 1:13-14). వారు ఏమి చేయుచుండిరి? వాగ్దానమునకు నీరు కట్టుచుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి ఒక ధ్వని ఆకాసము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండి యున్నయిల్లంతయు నిండెను (అ॥కా॥ 2:1-4) వాక్యమునకు నీరు కట్టబడి యున్నది. మరియు అది జీవమును తీసుకొని ఎదుగుట ప్రారంభమైనది.

నీవు ఒక ఉజ్జీవమును కోరుచున్నట్లైతే, వాక్యమునకు, వాగ్దానమునకు నీరు కట్టుట ప్రారంభించుము. నీవు చక్రాల కుర్చీలో నుండి బయటకు రాగోరినట్లైతే, వాక్యమునకు నీరు కట్టుట ప్రారంభించుము. నీవు కాన్సర్ నుండి బయటకు రాగోరినట్లైతే, వాక్యమునకు నీరుకట్టుట ప్రారంభించుము. దేవుడు కాన్సర్ను స్వస్థపర్చుతాడనే సాక్ష్యము ఇక్కడ యున్నది. ఆయన మన వ్యాధులన్నిటిని స్వస్థపర్చుతాడు. వాటి తప్పిపోని ఋజువులు వేలకొలది సార్లు వేలకొలదిగా యున్నవి. మనము చూసి యున్నాము. (5)

గమనించండి రిబ్కాను, అబ్రహాము దాసుడైన యెలియాజరు రిబ్కాను తోడుకొని వెళ్ళుటకు వచ్చినప్పుడు, అతడు ఆమెను ఒంటిపై కూర్చొండ బెట్టెను, ఆ ఒంటికే ఆమె నీరు కట్టియున్నది. మరియు చూడని ఆమె భర్తను కలుసుకొనుటకు ఈ ఒంటిపై ఆమె నీరు కట్టి యున్నది. మరియు చూడని ఆమె భర్తను కలుసుకొనుటకు ఈ ఒంటిపై ఆమె స్వారిచేసింది. ఆమె దేనికైతే నీరు కట్టియున్నదో, అదియే ఆమెను తన భవిష్య గృహమునకు, తన భర్తయొద్దకు తీసుకొని వెళ్ళింది. (ఆది) 24:1).

ఈ రోజున అది అదే కార్యమై యున్నది. సంఘము దేనికైతే నీరు కట్టు చున్నదో, అదే విత్తనమై యున్నది, వాక్యవిత్తనము, ఆవాక్యమే సజీవమై, మన అదృశ్యమైన పెండ్లికుమారుని యొద్దకు మోసుకొని వెళుతుంది (1 పేతురు 1:8-12)

రిబ్కా అతనిని చూసినపుడు, ఇస్సాకు తన గృహమును విడిచిపెట్టి, పొలము లోనికి వచ్చియున్నాడు. అది ఎంత పరిపూర్ణముగా యుందో చూడండి; సంఘము క్రీస్తును మధ్యాకాశములో కలుసుకొంటుంది (1థెస్స 4:13–17), తరువాత ఆయన ఆమెను, నివాసములు సిద్ధపర్చబడిన తన తండ్రి గృహములోనికి ఆమెను తీసుకొని వెళ్ళుతాడు. (యోహాను (14:1–3) ఇస్సాకు దివ్యాను ఆ విధముగానే తీసుకొని వెళ్ళాడు. గమనించండి, అది తొలిచూపులో ప్రేమయై యున్నది. అవును, ఓ, మై, ఆమె అతనిని కలుసుకొనుటకు పరుగెత్తింది! ఆ విధానములోనే సంఘము, మధ్యా కాశములో క్రీస్తును కలుసుకొని సదాకాలము ఆయనతోయుంటుంది. (1 థెస్స. 4:13–186)

ఒక చిన్న పుష్పము వలె, ఒక విత్తనము వెలుగునకు వచ్చినపుడు, అది ఎదుగుట ప్రారంభిస్తుంది. అది దేవుని యొక్క ఊటనుండి త్రాగుతుంది. మొగ్గల భాగమునకు వచ్చువరకు పైకి నెట్టుకొంటూ వస్తుంది. చిగురించి పైకి పుష్పములోనికి వెళుతుంది.

ఇప్పుడు దానినే మనము కనుగొంటాము. అదేమనగా మనము క్రీస్తుతో ప్రారంభించినప్పుడు మనము అదే మార్గములో ఎదుగుతాము. కారణమేమనగా మనము దేవుని యొక్క కృపలో మరియు హిత బోధలో ఎదుగుతాము (7)

నీవు పరిశుద్ధాత్మను పొందినపుడు, అది నీ పునరుత్థానము యొక్క బ్రతికించు శక్తియై యున్నది, బయానా లేక మూలము. అప్పుడు దాని యొక్క మూలము నీలో నివాసము చేయుచున్నది. (2 కొరింథీ 1:20–22; ఎఫెసీ. 1:13–14). గమనించండి, ఇప్పుడు నీవు సంపూర్ణమైన పునరుత్థానమునకు ఎదుగు మార్గములో యున్నావు. ఏ చెట్టు రాత్రికి రాత్రే పైకిరాదు, దేవుని యొక్క కృపలో మరియు జ్ఞానములో మనము ఎదుగునట్లుగా, అదియు తప్పక ఎదగవలసియున్నది. (2 పేతురు 3:18) నీవు పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మము పొందియున్నావు (1 కొరింథీ 12:13) ఇప్పుడు, పెంతికొస్తు సంఘమువలె, పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మము పొందియున్నట్లుగా, అది ఎదుగుట ప్రారంభిస్తుంది. కొమ్మలు చనిపోయినవి. అవి వాటినుండి నరికివేయ బడినాయి, కాని చెట్టు ఇంకనూ ఎదుగుచూయున్నది (కీర్తనలు 1అ.) ఇంకనూ

ముందుకు ఎదుగుచున్నది, కారణము అది తప్పక పున రుద్ధానమునకు రావలసి యున్నది. (8) అది ఏమైయున్నదో దానిని ప్రత్యక్షపర్చకుండా ఎదుగుతున్నప్పుడు, నీవు ఒక విత్తనమును నాటగలవా? నీవు ఒక గోధుమను నాటగలవా, అది ఎదుగుతున్నప్పుడు గోధుమను తయారు చేయకుండా? నీవు ఒక బంగాళాదుంపను నాటగలవా, అది బంగాళ దుంపను పండించకుండా? అది ఆ జాతి పుష్పము కాకుండా, నీవు ఒక పుష్పమును నాటగలవా? అలాగైతే, దేవుని విత్తనాన్ని నీ హృదయములో నాటబడినట్లైతే, అది తప్పకదానిని ఉత్పత్తి చేయవలసియున్నది.

నీవు విత్తనమై యున్నంతకాలము. ఎదుగుతున్నంత వరకు, నీవు ఏమి చేస్తావని విత్తనము చెప్పిందో, ఖచ్చితముగా దానినే నీవు ఉత్పత్తి చేయవలసియున్నది. అది ఖచ్చితముగా, అది ఆయన వాక్యమై యున్నది. ఆయన తన మాటను నిల బెట్టుకొనును. ఆయన దానిని కాయును. (10)

గమనించండి. వర్తమానికుడు వచ్చిన ప్రతిసారి, ఎల్లప్పుడు సంఘము చేత వర్తమానికుడు నిరాకరించబడ్డాడు. ఇప్పుడు మీరు చరిత్ర గుండా వెనుకకు వెళ్ళి దానిని కనుగొనండి. ఏ యుగములోనైనా దేవుడు ఎన్నడైనా వర్తమానము పంపినప్పుడు, సంఘము దానిని నిరాకరించని ఒక్క సమయము అక్కడలేదు. అది సత్యము.

మార్టిన్ లూథర్, జాన్ వెస్లీవైపు చూడండి. వర్తమానము ముందుకు వచ్చినప్పుడు, సంఘము దానిని నిరాకరించింది. నిశ్చయముగా దానిని నిరాకరించింది. మనము ఎదుగుతూ, ఎదుగుతూ, ఎదుగుతూ, మరియు ఎదుగుతూ యుండగా, ఆ చిన్న అల్పసంఖ్య, మరలా విత్తనము రూపములోనికి వచ్చుచున్నది. ఓ, ఆయన నామము స్తుతించబడుగుగాక! మనము అంతములో యున్నాము. అది సత్యము. మీరు బయటకు చూసి, గోడమీద చేవ్రాతను చూడగలరు.

ప్రతి సారి వర్తమానికుడు ముందుకు వెళ్ళినపుడల్లా, ఒక ప్రేమ, కృప, విడుదల 'వర్తమానమును తెచ్చాడు దేవుని యొక్క వర్తమానము ఎల్లప్పుడు, తీర్పుకు ముందు విడుదల వర్తమానమై యున్నది. నోవహు విడుదలను కలిగియున్నాడు. లోతు విడుదలను కలిగియున్నాడు. మరియు అది విడుదల వర్తమానమై యున్నప్పుటికి ప్రజలు దానిని క్రిందికి త్రోసి వేశారు. అది దయ, విడుదలయై యున్నది, మరియు ప్రజలు దానిని క్రిందకు త్రోసివేశారు. (11)

సుళువైన మార్గములు.... వారు ఈ రోజున ఇక్కడ యుంటారు, వారు అలాగు ముందుకు వెళ్ళి, రేపు వాళ్ళు భోధించాలనుకొంటారు. పెంతికొస్తువారు కూడా వారిని అలాగున చేయనిచ్చుచున్నారు. అవును. పరలోకమునకు వారికి సులువైన మార్గము కావాలి, హల్లెలూయ వాళ్ళదంతా అక్కడకు వెళ్ళి ఏమీ ఆలోచించకుండా, హల్లెలూయ హల్లెలూయ, ఏలీయా దుప్పటి నాకు దొరికింది, రేపు నేను దయ్యములను వెళ్ళగొట్టుటకు వెళ్ళబోవుచున్నాను. హల్లెలూయ హల్లెలూయ అంటారు. నేను దానిని పొందాను. దేవునికి స్తోత్రము, ఇదిగో నేను వెళుతున్నాను. వారు తీసుకొన గలిగినంత ఎక్కువలోకమును వారితో తీసుకొని, సుళువైన మార్గములో పరలోకము వెళ్ళాలను కొంటారు. దానిలో ఏదియు నీవు తీసుకొనలేవు. అక్కడ సుళువైన మార్గములు లేవు.

నీవు కల్వరి మార్గము గుండా రావాలి. ఇత్తడి బలిపీఠము దారిగుండా నీవు రావాలి. నీవు చనిపోతావు. నీవు నిజానికి చనిపోయి నీకైనీవు అక్షరానుసారముగా చనిపోయి, లోక కార్యములకు చనిపోయి, మరియు క్రొత్తగా జన్మిస్తావు (యోహాను 12:24-25). ఆమెన్. లోకములేదు, లోక కార్యములు చనిపోయినవి. అక్కడ సుళువైన మార్గములు లేవు. చూడండి? వారు ఎంతో ఎ త్వరగా రావాలనుకొంటారు; ఎదుగుట వారికి ఇష్టము లేదు. మనము ప్రభువులో ఎదుగుతాము.

అది ఎదుగుదలను మరియు అనుభవాన్ని తీసుకొంటుంది. (12) మనము జ్ఞానములో ఎదుగుతాము. కాని దేవుడు, అనంతుడై యున్నందున ఆయన ఎదగవలసిన పనిలేదు, ఆయన సరిగ్గా ఎల్లవేళలా పరిపూర్ణముగా నిలిచియుంటాడు (13)

దేవుడన్నాడు, " తన సొంత తండ్రినైనా, తల్లినైనా, భార్యనైనా, భర్తనైనా, గృహములనైనా, ఇండ్లనైనా విడిచిపెట్టు వారికి, వారికి గృహములను మరియు ఇండ్లను ఇస్తాను, మరియు వారికి తండ్రులను, తల్లులను, సోదరులను, సహోదరీలను, ఈ లోకములో ఇస్తాను, మరియు రానున్న లోకములో నిత్యజీవమును ఇస్తాను" (లుకా 18:29-30), స్నేహితుడా, అది ఒక వాగ్దానమై యున్నది. అదే, ఓ, అది తప్పక నీరు కట్టబడాలి. దేవుని యొక్క ప్రతి వాగ్దానము. నెరవేరుతుంది. ప్రతి దేవుని విత్తనము ఒక వాగ్దానమై యున్నది.

తిరిగి వాక్యము నొద్దకు రండి! ఆ వాక్యము తీసుకొండి, అది ఎదుగుతుంది. అది తప్పక ఎదగవలసి యున్నది. మొదటి స్థానములో దానిని పైకి తెచ్చిన, దేవుని యొక్క రూపాంతరంప పరచుశక్తి, దానిని తిరిగి వెనుకకు తీసుకొంటూ, ఆయన సరిగ్గా వెనకదారిలో యున్నాడు. అది ఎక్కడ యుండి యున్నదో, తిరిగి తిన్నగా ఆయన వెనుకకు వెళ్ళుచున్నాడు. ఆ వాక్యము నెరవేరవలసి యున్నది, అది దేవుని వాక్యమై యున్నది! నీవు ఎత్తబడుటలో వెళ్ళగోరినట్లైతే, నీ హృదయములో దానిని నాటుకొనుము. మీరు నిజమైన క్రైస్తవులుగా యుండగోరినట్లైతే, ఈ వాక్యముతో ఉంచండి. (కీర్తన 119:11) నేను నమ్మినట్లుగా అది యెహెజ్కేలు మైయున్నాడు, దేవుడన్నాడు, ఆ గ్రంథపు చుట్టను తీసుకొని తిని వేయుము (యెహెజ్కేలు 3:1) అదేమనగా, ప్రవక్త మరియు వాక్యము ఒక్కటిగా యుంటారు. ఇక్కడున్న ప్రతి వాగ్దానము దానికై అది ప్రత్యక్ష పర్చబడవలసియున్నది, ఏలయనగా అది దేవుని యొక్క అసలైన వాక్యమైయున్నది. (4)

నీవు వాక్యమును ఉంచిన ప్రతిస్థలములో, సరియైన కాలువలోయున్నట్లైతే అది పనిచేస్తుంది, దాని వెనుక విశ్వాసము దానిని నమ్మినట్లైతే, అప్పుడు అది తప్పక ఎదగవలసి యున్నది. (15)

మరియు చివరిదినములలో అది నెరవేరుతుందని, దేవుడు చెప్పియున్నాడు. చూడండి, ఇక్కడ మనమున్నాము, వాక్యము మీద, సూర్యుని వెలుగు, విత్తనాన్ని మహిమ నుండి మహిమకు మార్చుచుండగా, ఆయన సన్నిధిలో యుండగా, మనము ఆయనవలె ఎక్కువగా మారతాముబీ ఆయన వలె మనము ఆయనతో నడుస్తూ యుండగా, మనము ఆయన ధన్యకరమైన రూపములోనికి అనుగుణముగా మార్చబడతాము (2 కొరింథీ 3:18).

సూర్యుడు ఏమిచేస్తాడో గమనించండి. నీవు విత్తనాన్ని నాటావు, ఏమి సంభవిస్తుంది?. ఆ విత్తనము కృళ్ళిపోతుంది (యోహాను 12:24) విత్తనము లోపల జీవమున్నది. జీవము ముందుకు వచ్చి, ఒక కొమ్మను తెస్తుంది. ఇప్పుడు, అది మొదటి దానివలె కనపడదు.

అక్కడ లూథర్ యున్నాడు. అది ఒక కొమ్మయై యున్నది. కొమ్మముందుకు వెళ్ళియున్నది. మొదటి సంగతి మీకు తెలుసా, అది ఒక పిప్పొడిని తెచ్చింది. చూడండి,

అది వెస్లీయన్ ఉ జీవమైయున్నది; ఇతర దానివలె అది లేదు. దాని వెంబడి పెంతెకొస్తు ఉజ్జీవము వచ్చింది, చూడండి, అది పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ముందుకు తెచ్చింది.

కాని ఇంకనూ దానిని సరిగ్గా అదే ప్రకారము చేయుటకు దేవుడు అక్కడ యున్నాడు. గమనించండి, అది ఏమిచేసింది? అది చివరగా మరలా అసలైన విత్తనములోనికి తిరిగివచ్చింది. ఆయన మార్టిన్ లూథర్ రూపములో వచ్చినప్పుడు, ఆయన వెస్లీ రూపములో వచ్చినపుడు, పెంతికొస్తు రూపములో ఆయన వచ్చినప్పుడు, భూమిలోనికి వెళ్ళిన అదే విత్తనము వలె (మనుష్యకుమారుడు) ఆయన తప్పక తన్ను తాను తిరిగి బయలు పర్చుకొనవలసియున్నది. ఎఆయన దేవుని కుమారుడుగా, కొమ్మ యుగము గుండా తన్నుతాను బయలుపర్చుకొన్నాడు. కాని ఈ చివరి యుగములో తిరిగి తన్నుతాను మనుష్య కుమారుడుగా బయలు పర్చుకొంటాడు. (లూకా 17:26-30) ఆరంభములో వలె, పోతపోయబడినట్లుగా!

ఆకాండము ఎందుకు ఎదుగుతుంది? అది ఎల్లవేళలా ఎదుగుతూ యుంటుంది (ఎఫెస్సీ 2:19-22) ఆ చిన్న కాండము ఎదుగుతుంది, ఇంకనూ అది అసలైన గోధుమవలె యుండదు. అలాగునే లూథర్ యొక్క వర్తమానము కాదుబీ కాదు, దాని వెంబడి ఇతర వర్తమానములు వచ్చినవి. ఫిన్నీ, సాంకీ, నాక్స్, కాల్విన్, క్రింద వరకు, వారిలో ఎవరూకాదు. వారు ఇంకనూ వర్తమానమై యున్నారు, కాని, అది ఏమై యున్నది, దానియొక్క సంపూర్ణప్రత్యక్షతను వారు పొందలేదు, కారణము అది సమయమై యుండలేదు. మరియు అప్పుడు, చివరగా నేలలోనికి వెళ్ళిన ఎఅసలైన విత్తనమే తిరిగి పైకివస్తుంది. (16)

గుర్తుంచుకోండి, యేసుమీద పరిశుద్ధాత్ముడు దిగియున్నాడు, ఇది, యేసు భూమి యొక్క భాగమై యున్నాడు. ఎందుచేత? దేవుని యొక్క బీజము, ఒక స్త్రీ యొక్క గర్భములో రూపుదిద్దబడింది, అది భూమియై యున్నది. మంచిది. అప్పుడు దేవుని యొక్క జీవము లోనికి వచ్చింది, కాబట్టి, ఆయన దేవుని సృష్టికి ఆదియునైన వాడు" (ప్రకటన 3:14) చూడండి? అప్పుడు ఆ దేవుని యొక్క రక్తము, బీజముగా అక్కడ యుండియున్నది, అది కల్వరిలో చిందించబడినపుడు, తిరిగి భూమిమీద కార్చబడింది. దేని కొరకు? భూమిని విమోచించటానికి ఇప్పుడు అది నీతికరించ బడింది, అది శుద్ధీకరించబడింది, పిలవబడింది, మరియు అధికారముగా

చెప్పబడింది, మరియు ఇప్పుడు క్రీస్తు మరియు ఆయన వధువు కొరకు, అగ్ని బాప్తిస్మమును పొందవలసి యున్నది. నీవు ఈ భూమినుండి లాగబడిన ఇతర భాగములైయున్నావు. భూమి, నీవు భూమి యొక్క భాగమైయున్నావు; నీ దేహము. నీ ఆత్మదేవుని భాగమైయున్నది. ఒకదేవుని యొక్క గుణలక్షణమై యున్నది. ఈ భూమి మీద ఒక శరీరముగా ప్రదర్శించబడింది. శరీరము విమోచించ బడవలసి యున్నది (రోమా 8:22-23) ఇప్పుడు ఆత్మ విమోచించబడింది, ఎందుకంటే అది పాపములో యున్నది. కాబట్టి దేవుడు దిగివచ్చి, నీతికరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము యొక్క ప్రక్రియ ద్వారా, నీ ఆత్మను విమోచించాడు.

నీవు, భూమియొక్క భాగమై యున్నందున, దాని ద్వారా అది విమోచించ బడింది. ఇప్పుడు నీవు ప్రక్రియలో యున్నావు. నీ దేహము నోవహు యొక్క బాప్తిస్మము క్రింద నీతికరించబడింది. ఆమెన్! మరియు భూమి అగ్ని ద్వారా శుద్ధి చేయబడవలసి యున్నది (2) పేతురు 3:11-13) నీవు నివశించే స్థలము పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మముతో శుద్ధిచేయబడవలసి యున్నది, క్రీస్తుకు మరియు ఆయన వధువుకు ఒక నివాస స్థలము, అదే నూతన యెరుషలేము. (ప్రకటన 21:2-5) (17)

"బాగుంది, దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందు నేను విశ్వాసముంచుతాను," అని మాత్రమే చెప్పుట కాదు. తరువాత దానికి మిగిలిన వాటిని కలుపుము. నీవంటావు, "నేను నీతిమంతుడుగా తీర్చబడ్డాను. నాహస్తాన్ని నేను సేవకునికి ఇస్తాను, నేను యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుతాను," అప్పుడు నీవు తిరిగి జన్మించవలసి యున్నది (1పేతురు 1:22-23). నీవు తప్పక పరిశుద్ధాత్ముతో నింపబడాలి. చూడుము? నీవు ముందుకు వెళుతూ యుండగా, వాటిని సరిగ్గా ముందుకు కలుపుతూవుండుము. ఒక దేవుని కుమారుడు మరియు దేవుని కుమార్తె యొక్క స్వరూపములోనికి నీవు ఎదుగుచున్నావు (2పేతురు 1:3-11).

దేవుడు, మనలను సిద్ధము చేయగలడు, మరియు మన జీవితములో, మనము ఏదో చూడాలని ఆ బ్రతిమిలాడుకొనుటను ఇస్తాడు. ఇక్కడ యున్నవారు ఎంతమంది ఎక్కువ దేవుడు కావాలంటారు? ఎందుచేత, అది చూపున దేమనగా, నీకు అక్కడ ఎక్కువ యున్నది. చూడు? నీవు దాని కొరకు బ్రతిమలాడుచున్నావు. నీ యొక్క

చిన్న ప్రసవనొప్పులు ముందుకు వెళ్ళుచున్నవి. నీకు ఎక్కువ కావాలి. ఆ ప్రకారము మనము సంతోషముగా, స్వతంత్రులుగా యుండగలము. మనము తప్పక అలాగున యుండాలి.

దేవుని రొమ్ములోయున్న చిన్న జీవపు భీజము వలె, మరియు జీవపు భీజము తల్లి యొక్క రొమ్ములో యున్నది. దేవుడు ఎదుగుతున్నాడు, ఆయన మన కొరకు స్థలము సిద్ధపర్చుటకు వెళ్ళియున్నాడు, ఆయనతో యుండుటకు నిత్యమైన నివాసము, రోగాల ఇల్లు యుండే స్థలము కాదు, చనిపోవుచున్నది, పాపము, వ్యభిచారము, ఇక్కడ లోకములో యున్న మురికికాదు. నీ మనస్సు దానిమీద యున్నట్లైతే, అది చూపున దేమనగా నీవు దేవునితో ఎన్నడూ సంభంధమునకు వచ్చియుండలేదు. చూడండి? నీవు తయారు చేసుకొన్నావు. నీవు మానసికమైన భ్రాంతిని కలిగియున్నావు. సంఘములో చేరి ఇలాఅంటే, “ బాగుంది, నేను దీనికి చెందియున్నాను. నా తల్లి “దానికి చెందియున్నది.” అది నీ తల్లి దినమున బాగుగానే యుండియున్నది కాని మనము మరొక దినమున జీవించు చున్నాము. (18)

పురుషునిలో ఒక బిడ్డ జన్మిస్తాడని నీవు ఎదురుచూడలేవు. అది దానికి ఎదగవలసి యున్నది. అది తప్పక దానియొద్దకు ఎదగవలసి యున్నది. మనము క్రీస్తులో పరిపూర్ణమైన స్వరూపానికి ఎదుగుతాము. ఈ రోజున ఎవరో మార్పుచెంది, రేపటి దినమున సువార్త ప్రకటించుటకు కాదు. మనము మానవత్వములోనికి, క్రీస్తు స్వరూపములోనికి ఎదుగుతాము.

ప్రభువైన యేసు కొరకు, ఆ దైవిక ప్రేమను నీవు నా హృదయములో యుంచావు (రోమా 3.5) మరియు అది ప్రతిరోజు ఇంకా ఎక్కువ మాధుర్యముగా ఎదుగుతుంది. మనము ప్రభువులో ఎరుగుచున్నందున. నాకు ఎంతో సంతోషము, చివరకు మనము పరిపూర్ణ మైన స్వరూపముగా, పరిమాణములో, క్రీస్తు యొక్క స్వరూపములోనికి మారతాము (2 పేతురు 1:1-11)

ఈ రోజున, చీకటి అర్ధముగుండా మనము చూస్తాము, కాని మనము ఆయనను ముఖాముఖిగా చూసినప్పుడు, ఇప్పుడు మనము ఎరగబడియున్నట్లుగా, మనము తెలుసుకొంటాము (1కొరింధీ 13:12). ఇక్కడ మనము ఇబ్బందులను, పరీక్షలను కలిగి యున్నాము కాని మన రక్షణ యొక్క గుణలక్షణములు, మనకు ఎంతో

ప్రియమైనవి..... కాని ఒకదినమున ఈ జీవితము ముగించబడినపుడు, మనము ఏరకమైన శరీరమును కలిగియుంటామో అది ఇంకనూ ప్రత్యక్షము కాలేదు, కాని మనకు తెలుసు, ఆయన వంటి సొంతమహిమ దేహమును మనము కలిగి యుంటాము, ఏలయనగా ఆయన యున్నట్లుగానే ఆయనను మనము చూస్తాము (1) ఎఏయోహాను 3:1-3, ఫిలేమోను 3:20-21).

మరియు అప్పుడు, రోగుల కొరకు మనము ఎంత మాత్రము ప్రార్ధన చేయుము. ఎంతమాత్రము పాపులకు ప్రసంగములుండవు అది అంతయూ సమాప్తమవుతుంది. తండ్రీ, పగలుండగానే మనము నడుద్దాము (యోహాను 12:35-36) ఏలయనగా రాత్రి వచ్చినపుడు, ఏ మనిషియు పనిచేయడు. (20)

ఇప్పుడు, లూధర్ గుండా వచ్చిన జీవము వెస్లీని తయారు చేసింది. వెస్లీగుండా వచ్చిన జీవము పెంతికొస్తును తయారుచేసింది. పెంతికొస్తునుండి బయటకు వచ్చిన జీవము గోధుమను తయారు చేస్తుంది. అయితే అవి వాహకములైయున్నవి. చూడండి? నిజమైన జీవము వాటిగుండా వెళుతుంది. వర్తమానము దాని గుండా వెళుతుంది. కాని అది గోధుమలోనికి పయనించుచున్నది. “ఆ కారణమును బట్టియే గోధుమ పైకి వచ్చి, మరియు సమస్తమును ఎత్తబడుటోనికి తీసుకొని వెళుతుంది, పైన శిఖరము నొద్ధ వధువు, దానికై అది, ప్రతియుగములో నుండి బయటకు వస్తుంది. కాని సంఘశాఖా సంభంధమైన కొమ్మ ఎండిపోయి చనిపోతుంది. ఈ చివరి దినములలో మీరు గమనించారా, అది ఎలా ఇప్పుడు బయటకు దూరముగా లాగుకొనుట ఆరంభమైనదో? గోధుమ ఎదుగుట ఆరంభమైనపుడు, అప్పుడు తొక్కదాని నుండి దూరముగా వెళ్ళిపోవుట ఆరంభమవుతుంది.

ఆ చిన్న గోధుమలో వెనుక చూడండి. ఆ చిన్న గోధుమ మొగ్గను నీవు చూచుటకు గాను, ఒక ముప్పయి శక్తిగల దూరముచూసే బూతద్దమును నీవు తీసుకొన వలసియున్నది. అది ఆవెనుక అక్కడ యున్నది. కాని అది ఎదుగుట ఆరంభమైనది. ఇప్పుడు, ఆ తొక్క దానికి ఆ శ్రయము నిచ్చుటకు అది బయటకు వెళ్ళిపోవుటకు అవకాశమిచ్చుటకు, అక్కడ యుండవలసి యున్నది. అప్పుడు తొక్కదాని నుండి దూరముగా లాగుకొంటుంది. ఆ తొక్కలో యున్న జీవము. తిన్నగా

గోధుమలోనికి వెళుతుంది. ముందుకు వెళుతుంది! ఆ విధముగానే ప్రతియుగము. ముగించబడింది. అది ప్రకృతిని ఎదిరించలేదు. అది దేవుని యొక్క కొనసాగింపై యున్నది. అది దేవుడు కార్యములు చేయు విధానమైయున్నది. (21)

ఆ పాత సముద్రవత్సలతోళ్ళు, సంఘశాఖలు, చించివేయబడినవి. నేను దాని గుండా బ్రద్ధలై షకీనా మహిమలోనికి వెళ్ళియున్నాను, మరియు నేను వాక్యమును చూస్తాను. అగ్ని స్తంభము కదులుటను నేను చూస్తాను. వాక్యము ప్రత్యక్ష పర్చబడుటను నేను చూస్తాను. ఈ చివరి దినములలో ఆయన ఏమి చెప్పియున్నాడో, ఆయన దానిని చేస్తాడు. అది ఎదుగుటను నేను చూస్తాను. వాక్యము నుండి పండిన షకీనామహిమ నుండి వచ్చుచున్న రొట్టెను పిల్లలు తినుటను నేను చూస్తాను. దానిని వారు నమ్ముతారు ఆమెన్! ఎలాంటి అద్భుతమైన ఘడియలో మనము జీవించుచున్నాము! చూడండి, షకీనా మహిమ వాక్యము పైయున్నదిబీ ఆత్మవాక్యమునకు జీవము నిస్తుంది. ఆ వాక్యము తప్పక ఎదగాలి. ఎదుగుటకు గాను, అది సరియైన రకము నేలలో తప్పక యుండవలసి యున్నది. చూడండి? దేవుడు ఒక వాగ్దానమును చేశాడు. ఆది ఆ హృదయమును తాకుతుంది, అది తప్పిపోదు. ఏ మనిషియైనా, వాక్యమునకు బయట దేనిని నిర్మించినా, ఏ సంస్థయైనా, ఏదైనా అది కూలిపోవు ఇసుకమైయున్నది, అది పడిపోతుంది! అది అన్నిటి వలె తప్పక చనిపోతుంది. ఏలయనగా దేవుని వాక్యము, ఒక ఎదుగుచున్న వధువు శరీరమై యున్నది (కొలస్సీ 2:16-19) కాలునంతా, చేతినంతా, తాడనంతా నీవు కలిగి యుండలేవు, ఇవన్నియు వాటి ఋతువులో వస్తాయి. (22)

ఇప్పుడు, మీరు దానిని చేయాలని నేను కోరతాను నిన్ను నీవు వెనుక యుంచుకొనుము. నీవు ఎన్నడూ నీవుకాని, ఏదో వాడవుగా యుండవద్దు. నేను తరచుగా ఆశ్చర్యపడ్డాను, పొలములో గోధుమ ఎదుగుచుండగా, ఆ చిన్నగా పైకి లేచిన గోధుమ, ఎలాంటి తగ్గింపు భావనతో . యుంటుందో, ఒక భారమైన తల ఒక నిండైన తల, తలదించుకొంటుంది. ఒక నిండైన హృదయము వంగుతుంది. (మత్తయి 8:5-13). (23)

Reference:

Sir, We Would See Jesus" (62-0724), par. E54

"The Worldis Falling Apart" (63-1115), par. 86

"Show Us The Father And It Will Suffice Ust (62-0722), par. E52

"The Spoken Word Is The Original Seed" (62-0318), par 349

"Mary's Belief" (59-0409), par. E20-E21

"The Fifth Seal" (63-0322), par. 97-100

"God's Provided Place of Worship" (65-0425), par. 104-06

"The Easter Seal'(65-0410), par. 97-99

"Wisdom Versus Faith" (62-6401), par, 475-476

"Power of Transformation" (65-1031M), par.294

*Escape Hither, Come Quickly (58-0202), par. E29.

" You Must Be Born Again" (61-1231M), par 146.

"We Would See Jesus (58-0523), par. E2

God's Power To Transform" (65-0911), par.248, 251,254

The Signs of His Comingo (62-0407), par, E667-

The Unveiling of God" (64-0614M), par. 312-315. 307

"The Future Home" (64-0802), par. 358-361 Things That Are To Be" (65-1205), par 84-85

"If God Be With Us, Then Where is All The Miracles' (61-1231E), par. 41

*Faith" (56-0815), par. E13

The Rapture" (65-1204), par. 115-116

Trying To Do God a Service Without It Being God's Will" (65-11278), par, 289

"The Authority of the Word" (53-0602), par. E3

Spiritual Building - Stone No. 56 (New 2017) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany,

www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P., Pin - 521230.

Cell: 8919519207 email: dkattupalli@gmail.com